The First Telugu Bi-weekly in Andhra Desa The only Telugu Newspaper for H E H The Nizam's Dominions

గోలకొండపత్రిక

102727

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

సం॥ చందా రూ ౭-౦-౦
అర్ధ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

హైదరాబాదు, (దక్కన్.)

GOLKONDA PATRIKA

HYDERABAD, Dn) MONDAY 1-1-1934

ఒక వారము తరువాత ప్రాతపత్రిక కోరినచో దాని వెలకు పరిమితి లేదు.

సంపుటము ౭ } శా. శ. ౧౮౫౫ శ్రీముఖనామ సం॥ పుష్య బ॥ ౧ సోమవారము ౨౯-౩-౧౩౪౩ఫ { సంచిక ౬౬

ముల్కీ ఉద్యమము
యొక్క
రాజనీతి ధర్మములు

(ఒక ముల్కీ)

కొందరు స్వార్థపరులు హైదరాబాదులో “ముల్కీ ఉద్యమము”న లేనిపోని కుట్రలను ఆరోపించుచున్నారు. వారు క్రింది కారణముల వలన ఆ ఉద్యమమును దూషించుచున్నారు —

దూషకులు చెప్పునది

౧ ఆ ఉద్యమము తుదకు ఇండియా దేశమును ఒకదానితో మరియొకదానికి సంబంధము లేని చిన్న ప్రదేశములనుగా చీల్చివేయును కాబట్టి ఆ ఉద్యమము నందలి భావము గొప్పది కాదు.

౨ లోతుకు దిగిచూచినచో ఆ ఉద్యమము బ్రిటిషువారిని రాష్ట్రమునుండి తొలగింప జూచుచున్నది.

౩ ఆ ఉద్యమమునకు సంస్థాన ప్రభుత్వసేవలో ఉద్యోగములను సంపాదించుటకంటె వేఱు ఉద్దేశ్యము లేదు.

౪ ఏదో ఒక ఉద్యోగ నియామక సందర్భమున మహా ఘనత వహించిన ప్రభువుగారిచే ఒసగబడిన ఫర్మానే ఆ ఉద్యమమునకు మూలాధారము. ఆ ఫర్మాను ఉపసంహరించుకొనబడినచో ఉద్యమము కూడ చచ్చును.

౫ ఆ ఉద్యమము హిందూ మహాసభవారు కావలెనని సృష్టించినట్టిది. వారు తమ హిందువుల ప్రయోజనముకొరకై దేనికంటె దానిని నమ్మి హైదరాబాదు ముసల్మానులను తమ ఉద్యమములో చేర్చుకొనినారు.

౬ ఆ ఉద్యమమును కొందరు స్వార్థపరులు లేవదీసి తమ సొంత ప్రయోజనములను సాధించుటకొరకై ఎట్లో ఒక విధముగ పరోపకారార్థమై ప్రకటించు కొందరినితమతోడ చేర్చుకొనినారు.

౭ ఆ ఉద్యమమును గూర్చి దానికి తగినదానికంటె అధికముగా చెప్పుచున్నారు.

౮ ఆ ఉద్యమము ఆకాలమున పుట్టినది. ఎట్లనగా ఇండియా అంతయు ఫెడరేషను విషయమై మాట్లాడుచున్నప్పుడు హైదరాబాదు ఉష్ట్రపక్షివలె తన తలను దాచుకొనుటకు యత్నించుచున్నది.

౯ ఆ ఉద్యమము యొక్క ప్రయోజనమేదైనను దానిలో లిఖితపూర్వక వదలినపక్షమున అది పాలితులలో సంతృప్తి జెందవచ్చును. అప్పుడు దానిని బోధించుట సులభము కాదు.

౧౦ ఆఖరు ఆక్షేపణ ఏమనగా — ఉద్యమమునకు మంచి గోరువారుకూడ కొందరు ఆక్షేపణ చేయుచున్నారు. అందులో చురుకుగా పనిచేయు ఒకడిద్దరిని వారి కార్యరంగమునుండి ఈడ్చివేసినట్లైన ఈ ఉద్యమము సంపూర్ణముగా నశించిపోవును.

ఈవిధముగ మన ఉద్యమమును దూషించు పలువురు చేసిన ఆక్షేపణలన్నిటిని సాధ్యమైనంత వరకు సంగ్రహముగా తెలిపినాము. వాటిని నేను వరుసగా ఖండించెదను. వాటికి సమాధానములు హైదరాబాదు ముల్కీ ఉద్యమము యొక్క ధార్మిక మూలములను దాని రాజనీతి సంబంధమగు పరిణామమును స్పష్టము చేయగలవు.

భవిష్యత్తుకు సిద్ధమగుట

౧ ఫెడరేషనులో చేరు ప్రతియొక దానిని దిట్టముగను అవిభక్తముగను చేసినగాని ఇండియా కంతటికిని గట్టి ఫెడరేషను ఏర్పరుప వీలులేదు. ముల్కీ ఉద్యమము ఆశయము “ముల్కీవారి బ్రిటిషు యిండియాలో ప్రతిరాష్ట్రమున్ను కోరు రాష్ట్రీయ స్వాతంత్ర్యము కూడ పట్టిదే. ఈ ఉద్యమము తోడుగా చేరు హైదరాబాదుయొక్క రాజనీతిని సంపదను యిప్పటికంటె మెరుగు చేసి దానిని ఫెడరేషనులో చేరుటకు అర్హమైనదానినిగా చేయదలచుచున్నాము. అందువలన హైదరాబాదు ముల్కీ ముద్యమమును ద్వేషించువారు నిజముగా ఇండియా ఫెడరేషనుయొక్క నిర్విఘ్న పరిసమాప్తి శత్రువులయ్యెదరు అట్లు అగుపడుచున్నారు.

పరిమితముగ మేము ఏరాష్ట్రమునకు ఆరాష్ట్రీయులే మంచివారైనతగిన సేవకులుగా నుండవలెనది రాజనీతిలో శ్రేష్ఠతరమైన సిద్ధాంతము. ఇదే ముల్కీ కమిషనున్ను, సైమను కమిషనున్ను చేసిన సిఫారసుల ప్రకారము ఇండియా ప్రభుత్వమువారు ఏరాష్ట్రములో ఆ రాష్ట్రీయులే ప్రభుత్వోద్యోగులుగా నుండుటకై ఏర్పాటు చేయ ఎవరో సంకల్పించిరి. ఇందు వారు కొన్ని సంవత్సరములైన ఆ సిఫారసుల ప్రకారము నడచి జరిగిన పద్ధతి అనుసారము ప్రభుత్వము సరియైన పద్ధతి అవలంబించినదని బుద్ధి చెప్పును. మైసూరులోను తక్కిన ముఖ్య సంస్థానములలోను అట్లే జరిగినది. అవి సంస్థానసేవకై ముల్కీలనే ఉపయోగించుకొనుటకు తీర్మానించికొని చాలాకాలమునుండి అభివృద్ధి జెందినవి. అందరికి బాహాటముగా నుండునది ఈ విషయము కాజాలదు.

౨ ఈ ఉద్యమము ఎవరికిని విరుద్ధమైనదని గాని హైదరాబాదీయుల లాభముకొఱకు మాత్రమే ఈ ఉద్యమము బ్రిటిషువారికి విరుద్ధముగా పరిణమించవచ్చునని అనుమానించువారు నిజములో బ్రిటిషు ప్రజల హైదరాబాదు అభివృద్ధికి శత్రువులని ప్రచారము చేయుచున్నారు. లేనిచో మా ఉద్యమమువలన బ్రిటిషువారి క్షేమమునకు ఏదైన హాని జరుగగలదని ఏల భయపడవలెను? ఇది బ్రిటిషు ప్రజలపై చేసిన నేరారోపము. వారు అట్టి దూషణలనుండి తమను కాపాడుకొనవలసి యున్నది.

హైదరాబాదుయొక్క ప్రాచీన రాజకీయోన్నత్యమును ఉద్ధరించి అచటి ప్రజల సుఖక్షేమములను పెంపొందింపుటకై తలపెట్టిన క్షేమకరమైన నిర్మాణోద్యమమును శాసనవిరుద్ధము కానప్పుడు కూడ దానిని బ్రిటిషు ప్రజలు హక్కులేదు. అట్లనుటకు వారికి తగిన కారణముకూడ లేదు. ఇంకను వలన ఈ ఉద్యమము బెదురు చేయు ప్రయత్నముల ప్రచారము మరింత గొప్పతప్పిదముగుచున్నది. ఎట్లనగా బ్రిటిషువారికి ఇండియాలో తమ చరిత్ర చాలాచక్కగా తెలియునుకదా! వారికి కష్టకాలములో సాయపడిన సంస్థానమునకే వారెందుకు ఆటంకమగుదురు?

మా ఉద్యమము తమ న్యాయమైన నిజమైన హక్కులకు విరుద్ధమైనదని బ్రిటిషువారు ఎప్పుడుగాని తలచుచున్నారని నమ్ముటకు మాకు కారణమే కనపడుటలేదు. బ్రిటిషువారికి చట్టమునకు లోబడియుండుట యన్న వారాయిష్టము అందువల్ల వారు చట్టమునకు విరుద్ధముకాని ప్రతి ఉద్యమమును ప్రేమింపగలరని మానమ్మకము. మా ఉద్యమము ఎవరినిగాని బాధించునది కాదనియు అది హైదరాబాదీయుల క్షేమము నుద్దేశించి మాత్రమే ప్రారంభింపబడినదనియు మేము మరియొకసారి అందరికిని తెలియజేయుచున్నాము.

అవసరము అగుచో ఈ ఉద్యమము హైదరాబాదుయొక్క అభివృద్ధికి శత్రువులైనవారందరితో పోరాడుట నిశ్చయము. అంతమాత్రమునకు మా నైజముల్కీ మిత్రులు అట్టి శత్రువులలో బ్రిటిషువారుందురని ఏల ఊహింపవలయును? వారిని ఆవిధముగ చెప్పునట్లు చేయునది స్వాభిమానముగాని బ్రిటనుయెడ ప్రేమగాదు. బ్రిటిషువారి క్షేమమని వాదించుచు లేనిపోనిమాటలు చెప్పి తమ తలదాచుకొనజూచుట నీచమైన మోసము, అదితేటతెల్లమే. ఆ మోసమునకు ఎవరుగాని లొంగరు.

మూడవ ఆక్షేపణను అర్థసెంబకు సెక్రెటరీగారే (ఉద్యమ వ్యాప్తిని పత్రికాప్రకారము నడిపించు కార్యదర్శిగారే) సప్రమాణముగా అందరియెదుట ఖండించియున్నారు.

౪ ఈ ఉద్యమము మహా ఘనత వహించిన నిజాం ప్రభువుగారు ఈ మధ్య అనుగ్రహముతో జారీచేసిన ఫర్మానువలన పుట్టినదికాదు. వాస్తవమే. ఆ ఫర్మానువలన ఉద్యమమునకు గొప్ప ప్రోత్సాహము గలిగినది నిజమేమనగా ప్రసిద్ధమైన మన సంస్థాన రాజ్యాంగమునంతయు — ఎవరో కొందరు మంచివారు తప్ప — బయటివారు చిక్కు చిక్కు చేసివండువలన అది అనేకములైన సాంఘిక రాజకీయార్థిక రోగములకు నిలయమయ్యెను. ఈవిధముగ ఆరోగ్యమును మాన్పుటకు అవసరమైనట్టి ఉత్సాహపూరితమును సజీవమునునగు అఖిల హైదరాబాదు ఉద్యమము నొకదానిని ప్రారంభించుటకు ఈ రాష్ట్రమందలి స్థితిగతులు పరిపక్వమై యుండెను. ఫర్మాను అట్టి సకాలమున వచ్చి ప్రారంభమును జేసెను.

౫ మహా ఘనత వహించిన నిజాం ప్రభువుగారి ప్రజలు తమభేదము లను గురించక “ముల్కీ ఉద్యమము” తత్వములో హిందువు లేక ముసల్మానుడు అని ఈ భేదము లేదు. మే మందరము హైదరాబాదుయొక్క రాజకీయార్థిక దశను వృద్ధిచేయు ప్రజాద్యమమున్నమా యుద్యమమే. మేము బోధింపగోరునది యు అటువంటి బుద్ధిమాంద్యము కాని పరస్పరానురాగమును కోరువారందరి అభిమానముతోను సాహాయ్యముతోను మేము రాజకీయములలో జాత్యాదిభేద బుద్ధులను దూరమొనర్చి — ఏకరీతి సమానధర్మ — చేయుబడు ప్రతి ప్రయత్నమునకూ మా శక్తిసాధ్యమైనంత పూనికతో నిలిచేయుట నిశ్చయము.

— ఈ సంస్థానములో ఏదేది మంచిదో, ఏదేది గొప్పదో ఏదేది ప్రశంసింపదగినదో దాని దాని కంతయు హైదరాబాదు ప్రభువుగారే మూలము. ఆ ప్రభువును హైదరాబాదులో గొప్ప వంశముల మూలస్తంభమని ముల్కీ ఉద్యమము ప్రచారకుల విశ్వాసము. కావున ఈ ఉద్యమము వారియొక్క పక్షపాతము వహించి వారి సహాయముగా నున్నది. జాగీర్దారులు మొదలగు వారు మేలు గలుగుటకు నిగమున వర్తించుట మానినప్పుడు ఈ ఉద్యమము వారితోగూడ పోరాడుటకు వెనుదీయదు. మా ఆదర్శము అట్టిదిగానున్నప్పుడు ఉద్యమముయొక్క నాయకులు స్వార్థపరుల ఎదుట లో ఇమిడియున్నారని ఎవరుగాని ఎట్లను కొనగలరు? జాగీర్దారులనుండియు, రాజవంశీయుల నుండియు ప్రతి ధర్మకార్యమునకు నా రాష్ట్రము నా వృద్ధి చేయు ప్ర

ఆ యుద్యమము ఈ మేము ప్రద్యుమ్న అభిప్రాయమును గూర్చి ఈ విధముగ చెప్పవచ్చును. అంతమాత్రమున మేము ప్రజాక్షేమమును కోరు జాగీర్దారులు మొదలగువారి క్షేమమును ప్రభువులవలె మేము కోరుచున్నాము, అర్థమునుగాదు.

౬ ఈ ఆక్షేపణ విషయమున, మా ఆక్షేపకులు మా గొప్ప ప్రచారోద్యమమును ఒకకొనసాగమాత్రమే పరిశీలించినవారు. అసలు నిజమైన ఉద్యమము ఇంకను ముందు రానున్నది. ఆక్షేపకులు కొద్దికాలములో అట్టి ఉద్యమమును ఇంకా ఎక్కువ రాబోవుదానినిగూడ గణింపవలసియున్నది. అప్పుడు వారికి ఈ ప్రద్యమము ఎంతగొప్పదైనది ఎంత ముఖ్యమైనది తెలియగలదు.

౭ ఈ విషయము పైనదే విస్పష్టముగా చేయబడినది. మేము గట్టి నిజమైన ఫెడరేషనుకు మార్గము చేర్పరచుచున్నాము గాని యిప్పుడు విశేషముగా ప్రశంసింపబడుచున్న కూటకు ప్రతిఫలమును గాదు.

౮ రాజకీయ విషయములలో భవిష్యత్తు చెప్పుటకు సాహసించువాడు ధీరుడగును. (ముల్కీ) ఉద్యమము అకాలము గా పరిణమించునని ప్రారంభముననే శంకించు టేల దానికి మంచిధర్మము ఆధారమగునేని — ప్రస్తుతము ధర్మమే ఆధారమనుటకు సంశయము లేదు. దాని ఉద్దేశము మంచిదగునేని — మంచిదని తేటతెల్లముగనే యున్నది. అది సరిగా నడుపబడుచో — ఇంతవరకు సరిగానే నడుపబడినది. ఆ పక్షమున ఉద్యమమును గూర్చిన ఆక్షేపణలన్నియు ఆక్షేపకుల హృదయములందు మాటుగానున్న ద్వేషభావమువలననే యని మేము ఘంటాపథముగ చెప్పగలము.

౧౦ హైదరాబాదు ముల్కీ ఉద్యమము” దానికొఱ పనిచేయువారి యొక్కయు మహత్వముకు గాని అందులో పనిచేయువారి యొక్కయు సృష్టియైనదో ప్రచారకులను బంధించినంతనే ఉద్యమము నశించుట నిజము. అయితే హైదరాబాదు అదృష్టమువలన అట్లులేదు. ఉద్యమమే ప్రచారకులను సృజించినదికాని ప్రచారకులు ఉద్యమమును సృజంపలేదు.

సంస్థానమందు ప్రభువును, ప్రజలును ఇరవు రు ముఖ్యులు. ఇప్పుడు చింతింపదగిన విషయమేమనగా వీరురు అతృప్తులైయున్నారు. కారణమేమన మావారిలో ఎవరుగాని తమకు దగినస్థానములో లేరు. తమకు దగిన హోదాను అనుభవించుటలేదు. పాలితులగు ప్రజలలో జాగీర్దారులవంటి గొప్పవంశస్థులు, హిందువులు, ముసల్మానులు గలరు. కారణములు ఒక్కొక్కరి విషయమున ఒక్కొక్కటైనను, మొత్తముమీద వారిలో ఎవరైనను పరితృప్తులుగ లేరు.

ప్రకటన

ఇందువలన తెలియపరచుట ఇదికదా దస్తరం సఫాయిబల్దాహో కమీషనరుగారి సాన్నిధ్యమునకు ఈ దిగువ ప్రకారము సామాను కావలసియున్నది. ఈ దిగువ వస్తువులు కలవారు ౩౦ బహామన్ ౧౩౪౩ ఫ లోగా అట్టివస్తువుల ధరలను తెల్పవలసి ఉండురు. సామాను నమూనా చూడ తలచువారు తామూరాతు సేగాలో చూచిన తేటపడగలదు.

౪౨ కర్చీలు [సుధ్యాలోంచెము వెడల్పుగలవి]
౧ స్పెషల్ నెంబరు [౭ ౫ × ౩]
౧ కుర్చి రిజర్వుడు [మీర్ మజలిస్ గారికి]
౨ మేజు [౭౦ ౨౭ × ౪౨]
౨ మేజు [౭ ౭ × ౨౬ ౭౦]
౬ కొద్దిపాటి కుర్చీలు
౧౫ బెంచీలు [వెనుక ఆనుకొనుటకు వీలైనవి]
[౮ ౬ × ౧౫]

మౌల్వీ మొహమ్మదు అలీఖాజలు
యమ్ స్. ఫి.
కమీషనరు కఛేరీ

ఒకప్పుడు హైదరాబాదు ప్రభువులు తమ అధికారమును హిందువులు అపేక్షించువారెవరును గాని లేక తమ రాజ్యమందు నిరంకుశ సార్వభౌములుగా నుండిరి. ఇండియా గవర్నరు జనరలు బ్రిటిషుప్రభువులకు ఏమైనను తెలియజేయదలచినచో వారు "నాయబ్ ఉంపన" భావముతో మాత్రమే అట్లు తెలియజేయగలిగి యుండిరి. వారి అరోజులిక రావు కదా

ఇప్పుడు జాగీర్దారులు పెద్దలగువారికి తమను సంస్థానములో గల పలుకుబడి యంతయు నశించినదనియు, తాము చిన్నచిన్న పనులను నెరవేర్చుకొనుటకు గూడ అధికారుల ద్వారములవద్ద కనిపెట్టుకొనవలసి యున్నదనియు తమను అవమానించుటకే హైదరాబాదు భారి రాజ్యాంగము నిర్మించబడుచున్నదనియు ఇంకను ఇట్టివనేకములు గలవనియు తెలిసియే యున్నవి. ఒకప్పుడు —అనియు గడచి ఎన్నాళ్ళో కాలేదు— మారాజు నిజాం ప్రభుత్వములో జాగీర్దారులు మొదలగువారికి అందరికంటె ఎక్కువ పలుకుబడి యుండెను. ఇప్పుడో వారు లెక్కలేరు. మనము అతిదినకాలము గడుపవలసి వచ్చినది.

ఒకప్పుడు—అనియు ఎప్పుడోగాదు—హైదరాబాదు హిందువులును ముసల్మానులును నిజముగా అన్నదమ్ములవలె నుండిరి. ముసల్మాను ప్రభువులు విభేదబుద్ధిలేక తమ హిందూ ప్రజలకు జాగీర్లను, మన్సబులను, జమ్మిఖలను, జమీందారిలను యిచ్చియుండిరి. వారి బుద్ధియందు జాతి మతభేదమున్నచో ఈ ప్రపంచమందు ఏదిగాని వారిచే తమ హిందూ ప్రజలకు ఇనాముల నిప్పించి యుండజాలదు. వారి బుద్ధిలోనే గనుక జాతి మతభేదముండినచో, తమమతస్థుల సంఖ్యను వృద్ధిచేయుటకుగాను మతేతరులను తమ మతమునందు చేర్చుకొను గొప్ప ప్రచారమును ప్రారంభింపకుండ వారేనాడును అలంకరించి యుండజాలరు. వారిబుద్ధియందే గనుక జాతిమతభేదములున్నచో హిందువులను ప్రభుత్వమందు మంత్రులుగాను కార్యదర్శులుగా నియమించునట్లు వారి నెవరుగాని నిర్బంధించి యుండజాలరు. హైదరాబాదులో అసఫ్‌జాహి పాలనయొక్క చరిత్రమే పరమత సహనమును సర్వత్రశాంతియు తమప్రాముఖ్య మత సిద్ధాంతములుగ నుండెనని మన ప్రభువుగారు వాదించుదానిని సమర్థించుచున్నది. మన ప్రభువుగారు ఆ దేసిద్ధాంతముల ననుసరించి నడచుటకు గర్వించుచున్నారు.

ఈమధ్యవరకు హైదరాబాదులో హిందూ ముసల్మానుల సమస్యయే లేకుండెను. ఇప్పుడు వున్నదనుకొనబడు కొద్దియైన ఈ సమస్య బయటినుండి వచ్చినది. ఇప్పుడు ముల్కీ వుద్యమము మహోన్నతవహించిన ప్రభువుగారి ప్రజలకందరికిని "పూర్వకాలపు పద్ధతికి మరలిరండు" అని ఎలుగెత్తి బోధించుచున్నది. ఈ బోధ అనేకవిధములుగా నున్నది.

మ. ఘ. వ. నిజాంప్రభువుగారి హిందూ ప్రజలకు ప్రభుత్వమువారియెడ కొన్నివిధముల ఆగ్రహముకలదు. అది కొంతవరకు నిజము. కొంతవరకు ఊహావల్ల వచ్చినది. ఈవిషయము చూచియున్నటుల నటించుట పొరబాటనము. అది స్పష్టముగా కనబడుచున్నది. మరియొక విషయముకూడా సత్యమైనను చాలామట్టుకు తెలియదు. అదేదనగా మ. ఘ. వ. ప్రభువుగారి ముసల్మాను ప్రజలు చాలావిధముల హీనస్థితిగా ఉన్నారు. ఈ కారణమువల్ల ఎక్కడచూచినను అతృప్తియే.

ముల్కీ ఉద్యమము ఈ అతృప్తికి ఫలము. ఇప్పుడు వ్యాపించియుండు అతృప్తిని ఆ ఉద్యమము ఉపయోగకరమైన నిర్మాణ కార్యములకు ఉపయోగించుటకై తలపెట్టబడినది. సంస్థానములో ప్రజలందు అతృప్తి ఉండునంతవరకు ఈ ఉద్యమము వృద్ధిచెందుచునేయుండును. దానిని అణగద్రొక్కుటకు ఎన్ని ప్రయత్నములు చేయబడినను అది వాటి నన్నిటిని దాటుకొని జీవించి ఉండగలదు. కాబట్టి ఎవరో కొద్దిమంది ప్రచారకులును నిర్బంధించుట ఆసమస్యకు పరిష్కారము కాజాలదు. అట్లు చేయుటవలన ఉద్యమమునకు ప్రోత్సాహముగాక మరేమైనను కలుగునని తలచుట [illegible]నము.

ఈ ఉద్యమము స్వార్థపరులకును మ. ఘ. వ. నిజాంప్రభువుగారి హిందూముసల్మాను ప్రజలను సంతృప్తిపరుపగల పరిష్కారమును దయామయులైన ప్రభువుగారి అనుమతిని సంపాదించుటకు కంకణము కట్టుకొని ఉన్నది. ఈ ఉద్యమము చేయదగిన గొప్పపని గలదు. కాబట్టి ఇది నశించక ఉండగలదు.

అందుకు మేము చెప్పగోరునదేమనగా మేమందరికిని మేలే కోరుచున్నాము! ఇదివరకొక ప్రకటనలో వివరించినట్లు మేము కొన్ని గొప్ప ఆదర్శములను సాధింపవలసియున్నది. మనుష్యులము మా న్యాయమైన మార్గమునుండి తొలగించుటకు ఎవరుగాని ఏమిగాని చెప్పజాలరని నమ్ముచున్నాము.

అటువంటి వుద్యమమునకు దేనికిగాని తగినకాలము రాలేదని చెప్పువారికి మా సవినయమైన, అయినను ధైర్యవంతమైనను సమాధానమేమనగా కాలము వచ్చునంతవరకు కనిపెట్టుకొని వుండజాలము. కాలమును మార్చుటకు మేము ప్రయత్నింపవలసియున్నది. ఎవరో ఒకరు ఈ నిశ్శబ్దమును, ఈ సోమరితనమును, ఈ యాగతనమును తొలగించి చేయవలసియున్నది. ఎవరో ఒకరు పిల్లిమెడలో గంటకట్టవలెను. ఎవరో ఒకరు తనసొంత అదృష్టమును, తన భావి జీవితమును, తన సుఖములను పోగొట్టుకొనవలసి వున్నది. గౌరవమంతయు అట్లుచేసినవానికే.

కాలము మారునంతవరకు మనము కనిపెట్టుకొనవలసినచో చచ్చునంతవరకు అట్లే కనిపెట్టుకొని వుండవలెను. ఇప్పటికే చాలాకాల విక్రమణమైనది. మన సోమరితనము వలనను, అసహ్యపుతాక గౌరవమును తగ్గించుటకు కపటపుకుట్రలును ప్రయత్నములు చేయబడుచున్నపుడు మనమా పత్రికయొక్క సహాయమునకు పోక నిగ్గుమాలినవారమై వుండుటవలనను ఎంతో ప్రకాశవంతమయిన సంస్థానమునకు ఇప్పటికే తీవ్రమైన నష్టము చాలా ఎక్కువ సంభవించినది. ఈ సంస్థానములో బలవంతమగు ప్రజాహితోద్యమము చాలకాలమునుండి అవసరమైయుండెను. ఈ విషయమున కాలమునకై వేచియుండక మనమే మొదట పని ఏదియును గాక మన స్థితిని బాగుచేసికొనుటకు ఏదో కొంత చేయవలసియున్నది. మనమేమి కారణము ఎంతను ప్రయత్నించక నిద్రపోవునంతవరకు మనము కనిపెట్టుకొని వుండజాలము. అట్లుండుట చంద్రుని కోరుటవంటిది. కారణమేమనగా స్వార్థపరుల శక్తి అంతయు మన దౌర్బల్యములో మన సోమరితనములో, మన అప్రయోజకత్వములో, మన భయములో— వీటిలోనే కలదు. ఏదో ఒకటి చేయవలెను. మొదలుపెట్టుటయే గాక మన ప్రభువుగారికిని, మన రాష్ట్రమునకును మేలు కోరునంతవరకు ఏభయము లేదు.

దక్కను జాతీయతకు ప్రభు స్వరూపమగు నిజాంగారు చిరాయువుగా నుందురు గాక!

గ్రామవార్తలు

“మాలుజారీరకం మాఫీ”

రైతుల సంతోషము

(విలేఖరి)

తల్లాడ, పుష్య శు॥ ౧౦ —

మధిర తాలూకాలో చేరిన తల్లాడ 3000 జనసంఖ్యను ౫౦౦ యిండ్లను కలిగియున్నది. [illegible] సంవత్సరముల నుండి రకములు పల్లపు కిస్తులలో నాలుగవవంతున్నూ యీ సం॥ పునాస కిస్తులలో ఎనిమిదవ వంతున్నూ మాఫీ చేసినందులకు రైతుల సంతోషము ఇంతయని చెప్పుటకు శక్యముకాదు. యీ గ్రామరైతులు రాజభక్తి గలవారైననూ ప్రోత్సాహము గలవారును. వీరు కొలదికాలము క్రితము నొక రయితుసంఘమున్నూ మరియు స్వాతంత్ర్యసమితియను పేరిట నొక ఆంధ్ర గ్రంథాలయమును స్థాపించుకొని రాజభక్తిని తెలుసుకొనుచున్నవారలయి, ఆంధ్ర, గోలకొండ, కృష్ణాయను మూడు పత్రికలను తెప్పించుకొనుచు కాలము గడుపుచున్నారు. ఈ సంస్థలయందు వైశ్యులకును, రైతు సోదరులకును గల యభిమానము మెండు. మిగత జాతివారలు ఉత్సాహశూన్యులు. రైతు సోదరులలో గుంటుపల్లి నరసయ్యగారి కుమారుడు కోటయ్య చౌదరీగారు గ్రంథాలయమునకై నొక స్థలమును నివ్వ నుత్సాహము గలవారై యున్నారు. వీరికి ఈశ్వరుడు బుద్ధియోగ్యమిచ్చియున్నాడు. ఈ గ్రామమున, సురిజాల నారాయణరావుగారు యను పట్వారిగారికి రైతు సోదరులయందు గల ఔదార్యము ఇంతయని వక్కాణించుటకు శక్యము గాదు. మిక్కిలి బుద్ధిమంతులును, శాంతస్వభావులును మితభాషియును, రయితుశ్రేయమును గోరువాడును అయి వున్నారు. పత్రికలలో ఎంతమందో పట్వారీల యొక్క [illegible]రములను చర్చించుచూ చూచుచునే యున్నాము గాని దీని అట్లుకాదు, భగవంతుడు వీరికి ఎల్లప్పుడు తోడయి యుండి, గ్రంథాలయమునకు సహాయభూతులై యుండునటుల పురిగొల్పునుగాత.

చందూరు సప్తాహము

కడపట్రోజు విశేషములు

నల్లగొండ సమీపముననున్న చందూరు గ్రామమున శ్రీ సీతారామస్వామి ఆలయమున మార్గశిర బ॥ ౫ గురువారమున సప్తాహమహోత్సవము ప్రారంభింపబడినది. ఎనిమిది దినములవరకు అనంతమైన యుత్సాహముతో భగవత్సేవ చేయబడినది. ప్రతిదినము దివసముననే నాలుగువేల వరకు పెన్నదగిన ప్రజాసంఘము గానవచ్చెను. ప్రజాసంఖ్య దినదినాభివృద్ధియై పండ్రెండువేలవరకు సంఖ్యయై యుండెను.

[ప్రతిరోజు జరుగు నిత్యవిశేషము లిదివరకే తెలుపబడినవి గో॥ సం॥]

ఎనిమిదవ దినమున స్వామి గరుడునిపై వెంచేయింపబడి యూరేగింపబడి, యవభృథస్నానము చేయింపబడెను. ఈ యూరేగింపు మహోత్సవమున నగరి వీధులెల్ల వీక్షింప శక్యములై యుండెను. పురియెల్ల జయజయ ధ్వానములతోను హరికీర్తనములతోను మార్మోగెను. [illegible] స్వామిదర్శనమునకై గుమిగూడిన ప్రజలకు నాలుగువేలమంది పురుషులు భజనలవెంటను గృహవేదికలయందు [illegible]ర్వ్యముల నిలిచి, మాటిమాటికి చేతులెత్తి దండములు పెట్టుచు హరినామకీర్తనము గావింపదొడగిరి. స్త్రీలు భజనల[illegible] గల మిద్దెలపై నిలిచి యత్యాశ్చర్యముతో చిత్రవర్ణోదకమును, లాజలను స్వామిపైనను భక్త సమూహములపైనను చెదజల్లుచు భగవత్సేవ గావించిరి. ప్రతిగృహ ద్వారమునను సాధ్వీశిరోమణులు నీరాజనములు నెత్తెను. స్వామి యానాడు వహించిన తేజోధిక్యము వర్ణనాతీతము.

ఈమహోత్సవము అంబురుపేట తాలూకా కొండపల్లి గ్రామవాసియగు శ్రీయుత పాలాది నారాయణ గుప్తగారిచే సంకల్పించబడినది. చందూరు గ్రామవాస్తవ్యులగు శ్రీయుతులు తాడసెట్టి అచ్చయ్యగారు తోటమల్లయ్యగారు, తోట సోమయ్యగారు, మంచికొండ లక్ష్మినారాయణ స్వరూపము గారు తాడసెట్టి వెంకయ్యగారి జామాతయగు మంచికొండ రామలింగయ్యగారు, బోడా వెంకయ్యగారు మున్నగు వైశ్య సంఘ సభ్యులచేతను శ్రీయుత ఏశాలవీరన్న, ఇడెం ఎల్లప్ప హాకీం మున్నగు పద్మశాలీ సంఘ సభ్యులచేతను ప్రోత్సహింపబడినది. శ్రీయుత ముంజెంపల్లి సోమయ్య మున్నగు పౌరులును ప్రోత్సాహము గావించిరి.

మహారాజ రాజశ్రీ మంత్రి సీతయ్య గారును మ॥ రా॥ రాజశ్రీ పాలవాయి వెంకటనారసింహారెడ్డిగారును సార్వజనిక్య [illegible] వహించి [illegible] గ్రామ పాత్రులైరి. ఈ మహాకార్యమున సర్వాంగ యాజమాన్యము మ॥ రా॥ రా॥ రాజశ్రీ పాలవాయి వెంకట నారసింహారెడ్డిగారు శ్రద్ధతో వహించి కార్యక్రమమును దశుపద్ధతులలో ఏర్పాటు చేసి కార్యము నెరవేర్చి, భగవదానందమును, ప్రజానందమును గావించి కీర్తిలో కొనలేని సంతోషమున కైరి. ఈ కార్యక్రమమున సర్వభక్తుల యుద్యమమునకు గీర్తియును తెచ్చి యుండెను.

ఉత్సవాంతమునందు నన్ని సంఘములవారికిని, నన్నిజాతులవారికిని సకాలమున సన్తర్పణ దానము చేయబడినది. అన్ని వేళలయందు బీదల కన్నదానము చేయబడుచుండెను. అన్ని సంఘములకంటె వైశ్య సంఘము ప్రజాసమూహము మించి యుండుటచే నన్నాలయమున అన్నప్రధానమునకు విరామము [illegible]. వీరందరు శ్రద్ధతో గమనింపబడి [illegible] బడిరి.

మాంసం బేరుచ్యమంచు బాపడుపలికెక్

చిత్రగుప్తుడు

గాడిదికేమి తెలియు గంధమువాసన అన్నట్లు దున్నపోతుసవారిగానికేమి తెలియును మాంసమురుచి దున్నలసవారాసమున బెతిగినవానికి అటుశాస్త్రవాసన మున్న ఇటులోకాచారము అసహ్యము ఏమైన తెల్పుటగు పొడుచుటను బడాయి చెప్పకొనుటకు క్రిందపల్లకిల బడినను మాసములు దువ్వుటకు ఓడినను జితోస్మి యనుపించితినను కోమటకు నోటుకడితేమున్నను చావుమోతయు వేయుటకువచ్చును దిన్యాలరిపోవునపుడు కాలుతుయఘనము నేను న్యాత్మసాయముగా వ్రాసినవ్రాతలు యముని కర్ణమైతేకదా నేనువాదించి ఫలము గ్రుడ్డివానికి దూర్పుని చేతికిచ్చినట్లున్నది యముడు శాంగవాల కథనుజెప్పియేమో హాస్యమొలకింప జూచినాడు ఇదికర్కశ తర్కచర్చ హాస్యమునకు తావులేదని నేనుదాని విపరిహరించినను యముడుం నిరర్ధకపుతుచ్ఛ హాస్యమును ప్రకటించుచున్నాడు నేనును హాస్యమునకు దిగితినా యముడు ఆవమానముచె చచ్చుననియు పాఠకులు కడుపుచెక్కలుపోవ నవ్వెదరోనికిప్పుడింక కొట్టుదురేమోయను భయముచెతను నా జోలికిపోక ముఖ్యచర్చకు వచ్చుచున్నాను.

యమునికేమో తలలో మెదడు కలదులో జీవమున్నదనియూరకే తలచితిని నేను రెండువ్యాసములందును వేసిన ఆక్షేపణలకు జవాబేలేదు అందుకు మారుగా „చిత్రగుప్తుని రెండవవ్యాసములోని తక్కినవిషయములు అనవసర, అప్రస్తుత, అసంగతమైన, అధిక ప్రసంగములుగాన జవాబీయపనిలేదు'' అని యేకఘాటిగా నాలుగు అర్ధాజ్ఞ గీతలుగీకివేసి తలదాచుకొన్నాడు పాపము అట్టిజవాబు మంచిమంచి ఏర్చికూర్చిన పదములతో యముని వాదమును నాలుగేమాటలతో త్రొక్కివేయుటకు వచ్చును. కాని అవసరములేదు యముడిప్పు డేమి వాదించుచున్నాడో చూతము, తనవ్యాసములో అహింసపై నాలుగు శాస్త్రప్రమాణ క్కలు వ్రాసివేసినాడు నేను హింసాహింసా స్వరూపమును విపులముగా రెండుమారులు వ్రాసితిని ఎక్కడ్నివాయ నవసరము కనబడిలేదు అహింస ప్రశంసనీయముకాదనిరే ,భజేవా'' యనుచున్నాడు కాని నేను వాదించుట యేమన అహింసను పరిపాలించుట ఎవరికిని సాధ్యముకాదు యముడు అహింసారూపమును నిర్ణయించుటకు పడినపాట్లు ప్రకటించిన అజ్ఞానము మూర్ఖత్వము వాదదౌర్బల్యముచూచిన యొకదిక్కు నవ్వువచ్చుచున్నది ఒకదిక్కు అతనియందు పరితాపము కలుగుచున్నది

మానవులు, పశువులు వృక్షములు పంచభూతములచే సృష్టింపబడినవట దేవుడేగతి పక్షినో, మిగతవానిని రాతిరపునీయము దేవసృష్టించెనో, యేమో. అయినను నిమూటిలో తారతమ్యము కలదట మనుష్యునకు బుద్ధి అహంకారము ఉన్నవట పశువులకు లేవట, చెట్లకు బుద్ధ్యహంకారములే కాక విహార నిద్రామైథునములు లేవట. యముడా! అందులకే నీకు తలలో మెదడుకలదాయని మొదలే శంకించితిని పశువులకును బుద్ధ్యహంకారములు కలవు జంతుశాస్త్రముల జూడుము ఒకవేళ నీకున్నపాటుకు బుద్ధిలేదేమో! వృక్షములకు ప్రాణము ఆహారములేవు యేవియు లేవట! వృక్షశాస్త్రములను జదివిచూడుము మన ఋషులుచెప్పిన సిద్ధాంతములనే నేడు జగదీశచంద్రుడు యంత్రముల మూలమున ఋజువు చేసినాడు వృక్షములకు హృదయముకలదు నిద్రకలదు మేలుకవకలదు. సుఖ మనుభవించును కొమ్మల విరిచిన చాల నేపు దుఃఖించి కష్టించి ఆయాసపడును కొన్ని వృక్షములకు విహారముగూడ నున్నదనిన నీ వదరిపడుదువేమో! ఆస్ట్రేలియా దేశములో ప్రయాణము చేయు వృక్షములు (Travelling trees) కలవు నేడుండినచోట రేపుండవు ఒక పర్లాంగు దూరము పోయియుండును దీనికేమందువు రాళ్లు రప్పలు పెరుగ లేయుండెనని అదియు నీ హ్రస్వదృష్టికి నిదర్శనము. పర్వతములు పెరుగును పెరుగుచున్నవి. వెనవేల యేండ్లక్రిందట హిమవత్పర్వతము చిన్న గుట్టగా నుండెననియు, టిబెట్టు దిశకు సారంగం హిమవత్పర్వతము పెరుగుటచే దక్షిణదిశకు పార మొదలుపెట్టినదనియు పరిశోధకులు నిర్ణయించినారు.

…వానినుండి పగులగొట్టినరాళ్లు జీవము లేకుండుగా, కాని … క్రిములకు జీవమున్నదని పురాణములు కూడ చెప్పు… ఇట్లు నిన్నుగ అవతవక'' „అగ్రహీత'' „అ… లే మంచినది… అరిపి మాంసమువిడిచిన నీ అహింసాతత్వ… క్షేమకరమైన… చెప్పుచున్నావు నిను కనబడియుండే… మనుష్య… ఏమి మాంసము తినుము. అహింస… వారు ఏశాస్త్రము… జూపింగుదుగాని! కావున తేలినదే… మండుటకై ఏశా… జంతువులే కాక వృక్షజాతులును, ఆహా… దు వాడ కొన్ని… కలవే కాక బుద్ధ్యహంకారముల… జనిగిన… అని 'పున్న జాపకము వచ్చెను, దున్న… వలంబించినవని ఋషు… సము కలదుకొని వృక్షముల… మున్న సంతానములో… చికొని విచారింపవచ్చును… కే ముల్లీక తెలిసిని ఉపనిష… జాడుము స్త్రీపుష్ప… వచాటినుండి అభివృద్ధి జెందెనని… దునది మన విషము కొజాలకా

వతియైవదన నీ కర్తము తెలియునా! యమా! వృక్షము పుష్పించుట యట్టిదే వృక్షశాస్త్రమునుండి యేపుష్పవతి శబ్దమేర్పడినది ఈ పుష్పములలో (Pollens) పుప్పొడియుండును అదే రజము స్త్రీలకును రజస్వలలదని తెలియునా? ఈ పుప్పొడిగాలిచే నొకచెట్టునుండి యింకొకచెట్టుపైబడి పుష్పముల పైబడ పడును. అప్పుడే కాయపట్టును. పుష్పములోనొకచోట కాయ యొకచోట పుట్టువు పుష్పములనుండియే కాయలువచ్చును సరి ఇంతశోధ నీకిప్పటికి చాలును నీకు ఓపికయులుకొన్నను కొన్ని ఖాళాలలో కట్టైకెక్కవచ్చినావే నీ సాహసము మెచ్చుకొనబడునుగాక!

(౧) మరలనీవు మాండవ్యునికథ తెచ్చినావే! మాండవ్యుడుచేసినది తప్పుకాదంటే తప్పుచున్నావే! తప్పుకానందున యముడు (నీవేనో మరియెవరో యొవరికి తెలియును) శాపము బొందనేల పొంది శూద్రయోనిలో విదురుడై పుట్టనేల పుట్టి మంచినుంచి మాంసము తునకలు తైలము యుంటలతో మద్యము త్రాగనేల? చెప్పుమా? ఏదినిజము?

(౨) ఆయుగముననక తెలివితక్కువనుజూపించు వ్రాతలకన్ని సమాధానము లిత్తును ఇది సమాధానములు కావు యమునికి హారములు పిటెలోనిక్రిములు కడుపులో ప్రవేశించి చావవట హనుమంతుడు సింహాయను రాక్షసినోటినుండి బయటికివచ్చినట్లు—ఏద్వారమునుండి వచ్చెనో తెలుపలేదా—మొగ్గముపై వచ్చినాడట ఆజీరతి క్రిములును మలవిసర్జనములో తెలివచ్చునట ఇట్లనుటచే హనుమంతుడును మలద్వారమునుండి వచ్చినట్లున్నది పాపము! అవెవలివచ్చు క్రిములను దినమును ప్రత్యక్ష అనుభవముతో జూచుచున్నాడట! చిత్రము మహాచిత్రము! డాక్టరుగారూ! మీరేమంటారు. అనుభవశాలురా! మీరేమంటారు మీలో ననేకులకు ఏలిక పాములు (నట్టలు) మలములోపడి యుండవచ్చును అవి మీరెప్పుడు తినియుంటిరి అవి మాంసాహారము కామతే చెప్పండి. డాక్టరును విచారించిన ఫిజియాలజీ గ్రంథములు చదివిన వస్తుస్వరూపము తెలియును మన యుదరకోశములోపడు క్రిములు అచిరకాలములో నాశనమగుచున్నవి జీర్ణించిన పదార్థములో క్రొత్త క్రిములు పుట్టుచున్నవి ఇది అసలువిషయము కాని పిటెలోని క్రిములకును, మల విసర్జనము కనబడు క్రిములకును ముడివెట్టి లంకవెట్టి బ్రహ్మగుద్ది వాదించిన యముని ముఖమును జూచిన మునుపలేకన్న హాస్యగా నలుపెక్కియుండదా?

(౩) ఎస్కిమోలకు అక్కడుండుదువని దేవ ,భజవా'' అజూపించినాడు అన్నాడుయముడు ఎస్కిమోలుయముని కల్యాణలయ్యము వల్లటలుగా చూటులేక లేచిపోలేదు వారనాదనాహింపువులెక్క దేశములోపుట్టి పెరిగినారో యుష్టేల్యాబడారువంటి దేశములలో పుట్టిపెరిగినారు మాంసమువదలుటకై వారిని అదియుహాపువదిక రమ్మనిన అదియొక వాదమా! మాంసము వండిరి మా, సీరు'' వేపలదుచిహాచు అదృష్టము లేక ఆరవగొడ్డు, పులుసు''త్రాగి, వామర్దాలకమ్మని యే ,భజవా'' చెప్పినాడోయినకు రమ్మని మాల్యా బ్రాడాయకు'', అని ఎస్కిమోలందునోయ్ యమా!

(౪) చిత్రగుప్తుడు మందలోయమ్మ మందులూఆంట్లూడట! యముడు నెగిరోగమబ్బా ఇంతశిల్పిపాషాణమైన యియ్యాండీఅంటూ యేద్చుచున్నాడు మాంస ప్రశంస వైద్యగ్రంధములలో నున్నదికాన యముడు వైద్యశాస్త్రములపేరు చెప్పిన గిజగిజతన్నుకొని లబలబ కొట్టుకొనక యేమిచేయును వైద్యములో మాంసమున్నది పాషాణమున్నది కావున రెంటినికలిపి సేనూ అంటూ మయముకు. ఇదియొకయుక్తి యా? మేహరోగములకు పాషాణము ఓరకేపందలకు మాంసము ఇది వైద్యులపలవా? అట్లనుటచే మేహరోగులకు మాంసము వరికేపందలకు పాషాణమిచ్చిన బాగుండదా అని యముడుపలుకును ఒకవిధముగా పిల్లకిపందల కిదియేమంచి చికిత్స! వైద్యగ్రంధములలోని వస్తువులు భోజ్యవస్తువులగునా యనుచున్నాడుయముడు అన్నియు భోజ్యవస్తువులని నేనుమాత్రమంటినా వైద్యములో భోజ్యాభోజ్య వస్తువుల లక్షణములు చెప్పబడును ఇదితినవచ్చును ఇదితినకూడదు ఇదిఫలాని జాడ్యమునకుతినవలెను ఇది ఫలాని జాడ్యమునకు తినరాదు. అనివిన్నయిందిచాల అట్లువిధయించుటకు వైద్యులకే సాధ్యము అందుకు విరుద్ధముగా నాచరించిన వెంటనే యమునిదగ్గరకి పోవుదురు మాంసము మంచిదనియు బలప్రదమైనదనియు వైద్యములో చెప్పినారు

,నహీమాంస సమంకించి దన్యద్దేహబృంహణాత్''
అని వాగ్భటసిద్ధాంతము.
,బృంహణం క్షీణశో వృష్యశ్చతుష్యో వ్రణరోపణః—
అష్టాంగహృదయం

మాంసరసములో వంతశక్తి కలదు కావున వైద్యగ్రందములలో నేసందర్భమునసేమి చెప్పినారో చూడవలెనుగాని కాకపిక్కోట్టా కానీటిరంగాలని వైద్యములో నొకచోట చెప్పిన పాషాణమును తెచ్చియింకొకచోట చెప్పిన మాంసములో లేక పప్పుచారులో కలిపిభుజించు మందబుద్ధి ' శతశ్లోకీవసంజీవి''అని పూర్వమొక భాండనుడు శతశ్లోకములోని , భార్యారూపవతీశత్రుః''అను మూకమాదలియుగాని తనభార్యసౌందర్యమునుజూచి శంకించి కన్నులోటపోవ బాడిచి యిల్లంటుపెట్టికొని తన్నులలిని పశ్చాత్తాప పడినట్లుండును

(౫) గేదపాలులన్నియు దూడనడిచిన మనవాడు మాదిగింటికి పోవునట! కావున మేముదూడమపకారముచేయుచున్నామని యముని హితబోధ. నేను యమునింటి లేకపా పెద్దన్నయ్యయింటి గేదకథ వ్రాయలేదు సాధారణముగా పాలమ్మువారు పాముగునుండి రక్తము వచ్చువరకుపిండి దూడలకసలు కొట్టుచుందురు గాంధీగారే యీవిషయము వ్రాసినారు అదిహింసకాదా? మరియు పెంచినఆవులు గేదల మాటయుండని. పెంచిన గాడిదలు, గుర్రములు. ఒంటెలు, ఏనుగులు పిపిపాలు జనులు (మందులకేపోతప్పు) త్రాగదగదా! అప్పుడు వానిపిల్లలన్నియు మాదెక్కని మాదిగింటికే పోవుచున్నవా? యమా! నీకు పెద్దన్నయ్య లేకుండిన మీపెద్దమ్మనైన నవిచారించుము

(౬) వ్యభిచారమునకు మేయోపాత్ర్యము వచ్చినదియమునికిలిది అప్రస్తుతముగా నున్నది. నానమాలునకు జవాబు కాదు.

[౭] చిత్రగుప్త డిక్కడనే కప్పమువుటు దుముకినాడట! చిత్రము. ఎన్నట దాట్లువేసినాడు ,,చిత్రగుప్తా నీకు శాస్త్రచర్చ కావలెనా? లోకాచారము కావలెనా? అని ప్రశ్న నేను రెంటను నిరూపించ సిద్ధముగానున్నాను యమా! నీవు శాస్త్రముల మాటకేపోవు శాస్త్రపుముక్కలు చూపనేమాపవు వైద్యశాస్త్ర చర్చ నీకు తీరికొచ్చినది నేను మాటిమాటికి శాస్త్రములు, పురాణములు. వైద్యశాస్త్రములు మాంసానుకూలముగా నెట్లు శాసించినవో చూపుచుంటిని ఈ పండెమునకు నన్ను పిలువనేపిలువవు. నివాకప్పదాటులు నావా? శ్రీసూబుద్ధి పలాయనం ఎక్కడియుకులో యేయంశమునకు జవాబిచ్చుట కష్టమో అచ్చటనే నీకు కప్పదాటు ఇక లోకాచారమును గురించి నేను ప్రాచీనమునుండి శ్రీరామానులు మాంసము తినిరని నిరూపించుచున్నానుకదా?

[౮] హనుమదాదులు శ్రోతులు కాదని నివాదము. రామాయణ మేమనుకోయి యమా?

[౯] పూర్వకాలములో మాంసమందరు తినుచుండిరని యొప్పికొంటివి కాని నాదనాగరకులు వారుబిత్తరై తినిరి. నేడు మనమట్టి తిరుగుదమా? అనుచున్నావు గదా? నీకు శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, అనాగరికులా? పూర్వము బు

ములు అనాగరకములా? అట్టివి వారి శాస్త్రములు, పాశ్చాత్యుల అన్యాయ నీతి వికేశధర్మము. [illegible] సహా కట్టుకట్టి విచేకోన్న [illegible] పోయినాలో. మొల్లుదలు [illegible] కాశీకారణమే పోవలెనా? యిప్పుడు నేను [illegible] వేసురా? ఏమిటికి తర్కముతో? [illegible] ఏకత్వరణము యునో మిథ్యా బలపనడా?

[౧౨] గురుశుశ్రూషచేసిన అట్టి శిష్యులు మేలుకూడియుండిరి. మంచిపనియైతే తెలుసుకొనెను. తెలిసికొని గురువును గొప్పగా పూజించి అనిశము మన పరతమ్ముల, శాస్త్రోక్త రీతిని ఆచరించవలెనన్నారు, శోధించెను తర్వాత మరుదినము [భీమవరము] వచ్చెను. ,,కథం మహిమా దానమ్మ్ అనువాక్యము నారాయణ చేసికొనుము. పిమ్మట మన కోరిన మనము తమ శైలీలో వివరించెదను.

[౧౩] హిందువులు మాంసము తినిరనుటకు తెలుసుకొనుటకు నేనే తెలియజేసి తెలుసుకొనవలెను! ఒక వస్తువు రేవ మనవాడు బుధవారము చేయవలసినదే యున్నది. యముడు వచ్చినాడు అని నేను లోకులకు చెప్పిన యమునికి తెలియజేసి యిది తప్పక వచ్చునని తెలిపిలెదనుచు యముడు చూచలేదని వాని పనియది.

[౧౪] [illegible] గారికి మాటమాటికి వాదములోని కీర్తికోసం వచ్చుచున్నారు. వారు బాబు వ్రాసినారు జవాబు వచ్చిన తరువాత ప్రకటించుచున్నాను.

(౧౫) ఇంతకు ముందు చెప్పుమని నేను ఇక్కడ వ్రాసిన సమాధానము. యమా! నీ వనుచు ,,మధ్యస్థ సకల తత్త్వములను నామనమున బోధించవలెనని శ్రీకృష్ణుని గీత యందు లభించినదేమి! మంచిది శ్రీకృష్ణుడు చెప్పినవా? నేనా! సర్వము నేను శ్రీకృష్ణుడు శ్రీరాములకు భేదము లేదుకదా! వివరముగా నాకు త్రిమూర్తుల యందలి తేడాలు కదా? వాని వర్ణనలు వివరించుటకు చరణములు కొన్ని? మన్ననను శ్రీరాముడు మాంసముమును తినెను. అందుకు తగిన శ్లోకములు క్రిందనుదహరించుచున్నాను. శాంతియుగా కప్పడాలుగా సిగ్గులేకుండా చేయుచున్నారు.

శ్లో॥ [illegible]
[illegible]
[illegible]
[illegible] కింకరా నూనే మహాహరేః ॥
వాల్మీకి రామాయణము

